జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజా జ్యోతి


ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

బుధవారం 9 అక్టోబర్ 2024





# చేతికిరానున్న 'తెల్ల బంగారం'

- పత్తి దళారులు రెడీ
- గ్రామాల్లో తిష్ట వేయనున్న ప్రైవేట్ వ్యాపారులు
- ఏటా తీవ్రంగా నష్టపోతున్న రైతన్నలు
- భద్రాద్రి జిల్లాలో నాలుగు సీసీఐ కేంద్రాలు
- ఈ ఏడాది 2,01,216 ఎకరాల్లో పత్తి సాగు
- దిగుబడి అంచనా 16 లక్షల మెట్రిక్ టన్నులు
- సీసీఐ కొనుగోలు చేసేది 6 లక్షల మెట్రిక్ టన్నులే..

**భద్రాద్రి కొత్తగూడెం**

భూతల్లిని నమ్ముకొని ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతన్నల మెడపై దళారుల కత్తి ఎప్పుడూ వేలాడుతూనే ఉంటున్నది. సీజన్ ప్రారంభం నుంచీ అన్నదాతలను అన్నిరకాలుగా మోసం చేసేందుకు దళారులు సిద్ధంగా ఉంటారు. ప్రస్తుతం పత్తి పంట చేతికొచ్చే సమయం కావడంతో ప్రైవేట్ వ్యాపారులు గ్రామాల్లో తిష్ట వేసేందుకు రెడీ అవుతున్నారు. ఈ ఏడాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,01,216 ఎకరాల్లో పత్తి పంట సాగు కాగా.. దిగుబడి 16 లక్షల మెట్రిక్ టన్నులు రానున్నట్లు అధికారుల అంచనా. అయితే ఇందులో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం 6 లక్షల మెట్రిక్ టన్నులే కొనుగోలు చేయనుండడంతో 'ప్రైవేట్ రాజ్యం' కొనసాగనున్నది. ప్రభుత్వమే సరిపడా కొనుగోలు కేంద్రాలు పెట్టి మద్దతు ధరకు మొత్తం పంటను కొనుగోలు చేస్తే రైతన్నలు మోసపోయే పరిస్థితి ఉండదని పలువురు రైతు నాయకులు అభిప్రాయపడుతున్నారు.

రైతులు నానాకష్టాలు పడి పండిస్తున్న పత్తి పంటపై ప్రతి యేటా దళారులు మాటు వేసి వారి కష్టాన్ని దోచుకుంటున్నారు. ఏకంగా ఇంటికెళ్లి మరీ పత్తిని కొనుగోలు చేస్తుండడంతో రైతులు - మిగతా6లో

# కుల వృత్తులను ప్రోత్సహిస్తాం

- పాలేరులో చేపలతోపాటు రొయ్యలనూ పెంచుతాం
- వరదలకు నష్టపోయిన మత్స్యకారులను ఆదుకుంటాం
- ఉచిత చేప పిల్లల పంపిణీలో మంత్రి పొంగులేటి



**కూసుమంచి**

కుల వృత్తులను ప్రోత్సహిస్తే అనేక లక్షల కుటుంబాలకు ఉపాధి కలుగుతుందనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పాలేరు రిజర్వాయర్‌లో ఇటీవల వరదలతో నష్టపోయిన మత్స్యకారుల కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. ఇది మంచినీటి చెరువు కావడంతో ఇందులో చేపలతోపాటు రొయ్యల పెంపకానికి కూడా అవకాశం ఉందని అన్నారు. అందువల్ల రొయ్య పిల్లలు కూడా పోసి ఎక్కువ ఆదాయాన్ని పొందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర మత్స్య అభివృద్ధి - మిగతా6లో

# గాంధీపురం రైల్వే స్టేషన్ ను తరలించవద్దు.

## ప్రజాభిప్రాయాన్ని రైల్వే శాఖ పరిగణలోకి తీసుకోవాలి.

### సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి.



కారేపల్లి, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని గాంధీపురం రైల్వే స్టేషన్ తరలించవద్దని ప్రజాభిప్రాయాన్ని రైల్వే శాఖ పరిగణలోకి తీసుకోవాలని సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి, స్థానిక ప్రజలు కోరుతున్నారు. మంగళవారం ఆ ప్రాంత ప్రయాణికులు సామాజిక కార్యకర్త గాంధీపురం రైల్వే స్టేషన్ వద్ద సమావేశమై వారు మాట్లాడుతూ గాంధీ పురం రైల్వే స్టేషన్ గత 30 సంవత్సరాల నుండి ఖమ్మం ఇల్లెందు ప్రధాన రహదారికి అనుసంధానంగా ప్రయాణికులకు ఎంతో అనుకూలంగా, ఉపయోగకరంగా ఉంటుంది. చర్లపల్లి వద్ద నూతనంగా నిర్మించిన రైల్వే స్టేషన్ కు గాంధీ పురం రైల్వే స్టేషన్ ను తరలించాలని రైల్వే అధికారులు నిర్ణయించారని, ఈ గాంధీ పురం స్టేషన్ను చర్లపల్లికి తరలించవద్దని సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి, స్థానిక ప్రయాణికులు రైల్వే అధికారులకు మంగళవారం విజ్ఞప్తి చేసారు. గతంలో గాంధీ పురం రైల్వే స్టేషన్ కు బస్సు సౌకర్యం ఇల్లెందు నుండి ఖమ్మం వరకు ఉండటంతో ప్రయాణికులు గాంధీ పురం రైల్వే గేటు వద్ద దిగి కొత్తగూడెం మణుగూరు ఇటువైపు హైదరాబాదు విజయవాడ వరకు కార్యకలాపాలు నిర్వహించేవారు. కానీ ఇప్పుడు ఈ స్టేషన్ను చర్లపల్లి కి తరలించడం వలన గాంధీ పురం స్టేషన్ కు చర్లపల్లి రైల్వే స్టేషన్ కు ఒక కిలోమీటర్ దూరం ఉండటంతో రాకపోకలకు ప్రయాణికుల రాకపోకలు ఇబ్బందిగా ఉంటుంది ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతారని వారు అన్నారు. అక్కడికి తరలించడం విరమింప చేసుకోవాలని ప్రయాణికులు కోరుచున్నారు.

# వడ్లపూడి వీధిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.



సత్తుపల్లి అక్టోబర్8 ప్రజా జ్యోతి : మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలోని, వడ్లపూడి వీధిలో నాగేంద్రరావు, రామారావు ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది రోజులు దసరా నవరాత్రుల సందర్భంగా, ప్రతిరోజు అమ్మవారి వివిధ అవతారాల్లో అలంకరించి బతుకమ్మలను పేర్చి, సాంప్రదాయ పద్ధతిలో కోలాటాలతో,బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు . మన ఆచార, వ్యవహారాలు, పండుగల విశిష్టత యువతరానికి తెలియజేయాలని లక్ష్యంతో, ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామినేని లక్ష్మీ, నీరుకొండ రమ్య, వడ్లపూడి వైదేహి, గుడిపూడి అరుణకుమారి, పర్వత నేని ప్రసన్న, నాగులవంచ సౌభాగ్యవతి,కొమ్ముగిరి శిరీష, మహమ్మద్ సుమీజా, వంట్ల సుజాత, బాజినేని రమ్య, హేమా భాగ్యలక్ష్మి,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ...ఎంఎల్ఏ మట్టా.



సత్తుపల్లి అక్టోబర్8 ప్రజా జ్యోతి. : సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం బతుకమ్మ పండుగ సందర్భంగా ఏడవ రోజు అయిన, వేపకాయల బతుకమ్మను అసెంబ్లీ హాలు లో మహిళా ఉద్యోగుల తో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా పూలను పేర్చి, పాటలతో బతుకమ్మ ఆడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక అని, రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ ఈ పండుగను విజయవంతంగా జరుపుకోవడానికి ఆదర్శం అన్నారు. అనంతరం మహిళలందరూ ఆమెను ఘనంగా సత్కరించారు.

# వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.. ఎఫ్.ఆర్.వో స్నేహలత.



సత్తుపల్లి అక్టోబర్8 ప్రజా జ్యోతి. : వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత అని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహలత అన్నారు. మంగళవారం పట్టణంలో గల అర్బన్ పార్కులో వన్యప్రాణుల సంరక్షణ పై డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవులకు భూమి మీద జీవించే హక్కు ఎలా ఉందో, అడవుల్లో జంతువులు జీవించేందుకు వాటి కూడా అంతే హక్కు ఉన్నదని, ప్రతి జంతువు నుండి కచ్చితంగా మనకు ఉపయోగం ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ అవి మనకు హాని తల పెట్టమని, మనమే తొందరపడి వాటిని చంపుతాము అన్నారు. పాములు ఎట్టి పరిస్థితుల్లో హాని తల పెట్టవు, అన్ని పాములకు కూడా విషం ఉండదని, పాము దగ్గరికి వెళితే సిగ్నల్ ఇస్తుందని దానిని గమనించి, దాని దగ్గరికి వెళ్ళకుండా చూసుకోవాలన్నారు. మూగజీవాలకు అడవిలో కరెంట్ పెట్టి వాటిని చంపవద్దని, అడవి జంతువులు వస్తున్నాయి అంటే అటవీ అభివృద్ధి చెందిందని, అడవుల వలన మానవులకు చెప్పుకోలేనన్ని ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరికి ప్రతి గ్రామంలో జంతువుల సంరక్షణ పై ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఆమె వెంట డిఆర్ఓ ముత్యాలరావు, బీట్ ఆఫీసర్ ముక్తి వెంకటేశ్వర్లు, సాంబయ్య, అర్బన్ పార్క్ వాచర్ గోపి, డ్వాక్రా మహిళలు ఉన్నారు.

# సత్రాన్ని ప్రారంభించిన అసిస్టెంట్ కమిషనర్.



## జాతర ఏర్పాట్ల పరిశీలన.

కారేపల్లి, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి పంచాయతీలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ తల్లి దేవస్థానం ఆవరణలో పరస కృష్ణారావు దమయంతి చారిటబుల్ ట్రస్ట్ చే నూతనంగా నిర్మించిన సత్రాన్ని దేవాదాయ శాఖ ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎం. వీరస్వామి మంగళవారం ప్రారంభించారు. కమిషనర్ అమ్మవారిని దర్శించుకుని జాతర ఏర్పాట్లు పరిశీలించి తగు సలహా సూచనలు తెలిపారు. జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరస ఫౌండ్రి ట్రస్ట్ చైర్మన్పర్సన్ పర్స పట్టాభి రామారావు పర్స విజయలక్ష్మి దంపతులు, కార్యని ర్వాహణాధికారి కే. వేణుగోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది సాయి, పగడాల మోహనకృష్ణ, పూజారి కొత్తలంక కైలాస శర్మ పాల్గొన్నారు.

# కరేపల్లి బీసీ కాలనీ వాసుల కష్టాలు తీర్చిన మేదరి టోనీ.



కారేపల్లి, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన బీసీ కాలనీలోని వీధులు వర్షాలకి వరదమయం మారడంతో స్థానికంగా ఉన్న వృద్ధులు, స్కూలుకు వెళ్లే చిన్న పిల్లలు, విద్యార్థులు ద్విచక్ర వాహన దా రులకు ఇబ్బందికరంగా మారింది. ఈ విషయం బీసీ కాలనీకి చెందిన మేదరి టోనీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఆదేశాలు ఇవ్వడంతో సోమవారం రాత్రి పోనీ తన సొంతంగా టిప్పర్ తో మరం తెప్పించి ఇబ్బందికరంగా ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేయించి సమస్య పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి హనీఫ్ ఆదర్శ రాములు ఎస్ కే షఫీ పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డికి ఎంఎల్ఏ మట్టా పరామర్శ.



సత్తుపల్లి అక్టోబర్8 ప్రజా జ్యోతి.: పాలకుర్తి అసెంబ్లీ ఇన్చార్జ్ మామిడాల ఝాన్సీ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా, విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం బంజారా హిల్స్ రోడ్ నెంబర్- 12 వారి స్వగృహానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. అనంతరం ఆరోగ్య వివరాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని పలు సూచనలను చేసినారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గైగొల్లపల్లి బతుకమ్మ వేడుకలు



పాలేరు అక్టోబర్ 08 ప్రజా జ్యోతి: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక,మహిళలకు ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ అని. ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పుష్పలత అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలోని గైగొళ్ళపల్లి గ్రామపంచాయతీలోని ముడతలగూడెం అంగన్వాడి సెంటర్ లో బతుకమ్మ వేడుకలను మంగళవారం అంగరంగ వైభవంగా జరిపారు.మొదట వివిధ రకాల పూలతో మహిళ ఉద్యోగులు బతుకమ్మను అలంకరించారు. అంగన్వాడీ టీచర్లు,మహిళ సమాఖ్య ఉద్యోగులు సాంప్రదాయ దుస్తులను ధరించి భక్తిశ్రద్ధలతో బతుకమ్మని పేర్చి ఆటపాటలతో ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు.అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత అంగన్వాడి టీచర్లు యశోద తోడేటి పద్మ బాధావతు బూబా. బాదావద శారద అంగన్వాడి ఆయా కుమ్మరి కుంట్ల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# బాధితులకు మట్టా పరామర్శ.



సత్తుపల్లి అక్టోబర్8 ప్రజా జ్యోతి. : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని సిబ్బంది ఉదయం తమ విధులను నిర్వహిస్తుండగా, అశ్వరావుపేట నుండి ఖమ్మం వైపు వెళుతున్న లారీ మున్సిపల్ ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో పలువురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. మున్సిపల్ సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని నేతాజీ రోడ్ లో చెత్తను సేకరిస్తుండగా లారీ ట్రాక్టర్ ట్రక్కును బలంగా ఢీకొట్టగా ట్రాక్టర్లో వున్న లో ఉన్న కాలం వెంకటమ్మ ఎగిరి డివైడర్ పై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. అదేవిధంగా చెత్త సేకరిస్తున్న సిబ్బంది ఇడుపులపాటి వెంకటేశ్వరరావు, జుంజునూరు సీత, తడకమళ్ళ మరియమ్మ లకు గాయాలు అవగా ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆస్పత్రికి చేరుకొని మెరుగైన వైద్యం అందించాలని, అండగా నేనుంటాను ధైర్యంగా ఉండండి, అని ఓదార్చి ,సీరియస్ గా ఉన్న వెంకటమ్మను ఖమ్మం తరలించారు. మున్సిపల్ సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్ మట్టా చెన్నారావు, రఫీ, పింగళి సామేలు, శ్రీను, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఏకగ్రీవంగా టి ఎన్ జి ఓస్ నెలకొండపల్లి యూనిట్ ఎన్నికలు.





పాలేరు అక్టోబర్ 8 ప్రజాజ్యోతి : కేంద్రసంఘం ఆదేశానుసరం జిల్లా ఆడహాక్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం టి ఎన్ జి ఓస్ నెలకొండపల్లి యూనిట్ ఎన్నికలు జరిగాయి. ఎంతో ప్రతిష్టత్మక మైన టి ఎన్ జి ఓస్ నెలకొండపల్లి యూనిట్ ఎన్నికలకు బి.నాగేశ్వరరావు ఎన్నికల అధికారిగా వ్యవహారించారు. ఈ ఎన్నికల్లో నామినేషన్లు ఎవ్వరూ వెయ్యకపోవడంతో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారి ప్రకటించారు . యూనిట్ అధ్యక్షునిగా బుసాని అవినాష్ యాదవ్, కార్యదర్శిగా అల్లం రవి కుమార్, కోశాధికారిగా చలపతి రావు, తో పాటు మరో 12 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవీ కాలం మూడు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, సభ్యులు జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్ , కొమరగిరి దుర్గాప్రసాద్, ఎస్ లలితకుమారి, జిల్లా నాయకులు, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, యూనిట్ యర్రా రమేష్, నెలకొండపల్లి యూనిట్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.నూతన కమిటీని అభినందించిన టి ఎన్ జి ఓస్ జిల్లా నేతలు . ఏకగ్రీవంగా ఎన్నికైన నెలకొండపల్లి నూతన కమిటీ సభ్యులను జిల్లా కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ భాద్యులు ఉద్యోగుల సమైక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతీ నాయకుడు ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేయాలని కోరారు. ప్రతీ ఉద్యోగి సంఘం ఉన్నతి కోసం పాటుపడాలని కోరారు. అలాగే జిల్లా స్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమదృష్టికి, రాష్ట్ర స్థాయిలోని సమస్యలను కేంద్ర సంఘం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# అర్హులందరికీ పారదర్శకంగా లబ్ది చేకూరుస్తున్నాం.



**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**


**84 మంది లబ్ధిదారులకు 26 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

పాలేరు అక్టోబర్ 8 ప్రజా జ్యోతి: ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ పారదర్శకంగా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి/షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలను ఇందిరమ్మ రాజ్యంలో మరింత మెరుగ్గా అమలు చేస్తున్నామని అన్నారు. కూసుమంచి మండలంలో 40 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 40 లక్షల 4 వేల 640 రూపాయలను పారదర్శకంగా అందజేశామని మంత్రి తెలిపారు.అదే విధంగా ఆపదలో ఉన్న 84 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 26 లక్షల 58 వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేశామని, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ కొలువుల్లో కల్లూరు ముందంజ

కల్లూరు అక్టోబర్ 08(ప్రజా జ్యోతి) : డీఎస్సీ ఉపాధ్యాయ నియామక ఫలితాల్లో కల్లూరు మండలం జిల్లా స్థాయిలోనే ముందంజలో ఉంది. కల్లూరు మండలం నుండి డీఎస్సీ ద్వారా 18 మంది ఉపాధ్యాయులుగా ఎంపికైనారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి అభ్యర్థులకు సమాచారం అందినది.కల్లూరు మండలం చిన్న కోరుకొండి నుంచి రెడ్డి మాధురి,రెడ్డి గోపికృష్ణ,నామ గోపి,మూలగుండ్ల శివకృష్ణ,మూలగుండ్ల రాజ్యలక్ష్మి, మాడుగుల నాగాంజలి,మాడుగుల యశోద,దాసరి పవిత్ర, బానోతు యుగంధర్(స్కూల్ అసిస్టెంట్)లక్ష్మా తండా, ఎర్నం నాగరాజు(పెద్ద కోరుకొండి),పర్వతపు దివ్య (చెన్నూరు),చిట్లూరి శిరీష (పుల్లయ్య బంజరు),గద్దల కళ్యాణి (కల్లూరు),వేదగిరి అశోక్ (రావికంపాడు),కోలా సత్యనారాయణ(రావికంపాడు), కోటపాటి వెంకటరావు (రావికంపాడు),మీర్జా మసూద బేగం(కల్లూరు),ఎస్కె ఆఫ్రిన్ (కల్లూరు), వీరిలో 17 మంది ఎస్జిడిలుగా ఒకరు స్కూల్ అసిస్టెంట్ గా ఎంపికైయ్యారు. డీఎస్సీ ఫలితాల్లో జిల్లాలోనే కల్లూరు మండలం ముందంజలో ఉన్నందుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మండలంలో ఉన్న యువత వీరిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుతున్నారు.

# పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే...మట్టా.



సత్తుపల్లి అక్టోబర్8 ప్రజా జ్యోతి. : తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి తన తండ్రి గారైన పురుషోత్తం రెడ్డి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు మంగళవారం హైదరాబాద్ లోని కొండాపూర్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్పు ఇచ్చారు.

# కుటుంబ కార్డు ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు.

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### జల్లేపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి

పాలేరు అక్టోబర్ 8 ప్రజా జ్యోతి: కుటుంబ కార్డు ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జల్లేపల్లి గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్. నిధులు రూ. 20 లక్షల అంచనాతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జల్లేపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి పంచాయతీ సొంత భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్టోబర్ నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద కుటుంబ కార్డు అందించేందుకు సర్వే జరుగుతుందని అన్నారు. కుటుంబ కార్డు ద్వారా రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పెన్షన్, రుణమాఫీ మొదలగు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. గ్రామంలో అవసరమైన సిసి రోడ్లను చేపట్టి సంవత్సరం లోపు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రూ. 2 లక్షల వరకు రుణాలు ఉన్న కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వారు భయపడాల్సిన అవసరం లేదని, త్వరలోనే అర్హులందరికీ రుణమాఫీ సొమ్ము జమ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామంలో పంచాయతీ భవనం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చోట నూతన భవనాలు మంజూరు చేస్తామని, పురోగతిలో ఉన్న భవనాలను మంత్రి సహకారంతో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న రోడ్డు, డ్రెయిన్ ఇబ్బందులను క్రమ పద్ధతి ప్రకారం పరిష్కరిస్తామని అన్నారు. పంచాయతీకి సొంత భవనం చాలా ఉపయోగపడు తుందని, గ్రామంలో చిన్న, చిన్న సమావేశాల నిర్వహణకు మంచి వేదిక అవుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ భవనంలో ఒక రూమ్ ను స్థానిక యువత కోసం రీడింగ్ రూమ్ గా ఏర్పాటు చేసుకోవాలని, దీనికి అవసరమైన పుస్తకాలు, ఇతర సహకారం జిల్లా యంత్రాంగం అందజేస్తుందని అన్నారు. అనంతరం తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో 35 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 35 లక్షల 4 వేల 60 రూపాయలను అందజేశారు. అదే విధంగా తిరుమలాయపాలెం మండలానికి చెందిన 48 మందికి ముఖ్య మంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 17 లక్షల 28 వేల రూపాయల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, తిరుమలాయపాలెం మండల తహశీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్ సాహెబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రికెట్ “టీ 10” మ్యాచ్ కు ఎంపికైన వర్దెబోయిన యస్వంత్ కుమార్



### పలువురు అభినందనలు ..బహుమానం ప్రకటింపు

పెనుబల్లి, అక్టోబర్ 08, (ప్రజాజ్యోతి): ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పాత కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన వర్దెబోయిన యస్వంత్ కుమార్ యాదవ్ జాతీయ క్రికెట్ టీ 10 మ్యాచ్ కు ఎంపికైనారు. ఈ సందర్భంగా తిరువూరు నియోజకవర్గ యాదవ సంఘం హైపవర్ కమిటీ చైర్మన్ మచ్చా శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షులు యరదేశి రామారావు యాదవ్ యస్వంత్ కుమార్ యాదవ్ కు అభినందనలు తెలియజేసి 5,116 రూపాయలు బహుమతి గా అందజేశారు. ఈ సందర్భంగా మచ్చా శ్రీనివాస్ రామారావు మాట్లాడుతూ వర్దెబోయిన యస్వంత్ కుమార్ యాదవ్ క్రికెట్ టోర్నమెంట్స్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిచారు.

## ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి మంత్రి పొంగులేటి అభినందన







పాలేరు అక్టోబర్ 8 ప్రజా జ్యోతి: ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ ప్రాంతానికి చెందిన చిట్యాల లక్ష్మి అనే యువతికి ఆదిలాబాద్ జిల్లాలోని రిమ్స్ మెడికల్ కాలేజీలో ఉచిత ఎంబీబీఎస్ సీటు లభించింది. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థినిని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమా చార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో అభినం దించి సత్కరించారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన తను చదువు పై మక్కువతో బాగా చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో లక్ష్మి ఇంకా అనేక ఉన్నత శిఖరాలను అధిగమించాలని మంత్రి పొంగులేటి ఆకా os ్షించారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండల లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎంపీ రఘురాం రెడ్డిఅంతకు ముందు కూసుమంచి లోని కోకా కోలా డిస్ట్రిబ్యూటర్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ్ర పతినిధులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటింటా జపమాల మాత ప్రార్ధనలు.



సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 8: (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో మరియమాత జపమాల ప్రార్ధన వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రార్ధనలో భాగంగా విచారణ గురువులు రెవ”ఫాదర్ గద్ద విజయభాస్కర్ పాల్గొని క్రైస్తవ భక్తులకు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రెవ”ఫాదర్ గద్ద విజయభాస్కర్(విన్సెంట్) మాట్లాడుతూ అక్టోబర్ ప్రారంభం నుండి చివరి వరకు జపమాల మాత ప్రార్ధన నిర్వహించబడుతుందని ఈ ప్రార్ధనలో క్రైస్తవ భక్తులు పాల్గొని మరియమాత ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రార్ధనలో పాలకుర్తి ప్రవీణ్, పాలకుర్తి లక్ష్మీకాంతమ్మ, కడారి జ్యోతి, కుటుంబ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయించినా, సేవించినా, కఠిన చర్యలు.. ఎ.సి.పి రఘు.

**11 మంది యువకులు అరెస్ట్..5.845 కేజీల గంజాయి,5 సెల్ ఫోన్ లు స్వాధీనం.**

**ఒక కారు 2 ద్విచక్ర వాహనాలు సీజ్.**

**పట్టుకున్న గంజాయి విలువ రూ..1,46,125 లక్షలు.**





**సత్తుపల్లి అక్టోబర్8 ప్రజా జ్యోతి.** గంజాయి విక్రయించినా, సేవించినా, కఠిన చర్యలు తప్పవని కల్లూరు ఏ.సి.పి అని శెట్టి రఘు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటనపై ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని పలు ప్రాంతాలకు చెందిన వ్యక్తులు పాశం వెంకట శివరామకృష్ణ, కొమ్ము గోవర్ధన్, ఆరుమళ్ళ తరుణ్ కుమార్, వేల్పుల పుల్లారావు అనే యువకులు ఆంధ్ర,ఒరిస్సా బోర్డర్ లో ఆవుల పాక గ్రామానికి చెందిన భగవాన్ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి వస్తుండగా, విశ్వసనీయ సమాచారం మేరకు ఏసిపి రఘు ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని మేడిశెట్టి వారి పాలెం గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహించగా, షిఫ్ట్ డిజైర్ కార్ లో 5 కేజీల 845 గ్రాముల గంజాయి సుమారు వీటి విలువ 1,46,125 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. షిఫ్ట్ డిజైర్ కార్ ను, గంజాయిని నలుగురు వ్యక్తులను పోలీసుల అధీనంలో తీసుకున్నారు. ఈ గంజాయి విక్రేతలు గురించి విచారణ చేయగా నున్న నవీన్, వెలిశాల వినయ్, కొత్తపల్లి రత్నబాబు, కొవ్వారపు నితిన్ కుమార్, రామాల కార్తీక్, పాలకుర్తి రాజేష్ లో మొత్తం 11 మంది గుర్తించి వారిని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అరెస్టు చేశారు. అనంతరం 2 ద్విచక్ర వాహనాలను కూడా సీజ్ చేసినారు. వారిని కోర్టుకి హాజరు పరుస్తాము అన్నారు.ఈ సందర్భంగా ఎ.సి.పి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, యువత పెడదోవ పట్టి జీవితాలను పాడు చేసుకోవద్దని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి, పిల్లలు ఏమి చేస్తున్నారు అనే విషయాలపై పరిశీలించాలన్నారు. యువతకు అవసరమైతే మా స్టేషన్లో కౌన్సిలింగ్ ఇవ్వటానికి కూడా మేము సిద్ధంగా ఉన్నామని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, తల్లిదండ్రులకి, సమాజానికి మంచి పేరు తెచ్చేలా, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఇలాంటి కేసును చేదించిన సీఐ కిరణ్, ఎస్ఐ మేడా ప్రసాదు, సిబ్బందిని ఎ.సి.పి అభినందించారు.

## హైదరాబాద్ లో రూ. 1 కోటి పలుకుతున్న కిలో డ్రగ్..

**హైదరాబాద్ :** తెలంగాణలో బహిరంగ మార్కెట్లో ఎంఫిట మైన్ ముడి ధరలు కిలో రూ. 1 కోట్ల నుంచి రూ. 2 కోట్ల వరకూ పలుకుతున్నట్లు పోలీసులు సోమవారం తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం. డిమాండ్ ను బట్టి దళారులు ఈ ధరలను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# పట్టణంలో పట్టపగలే భారీ చోరీ.

## 40తులాల బంగారం,40 తులాల వెండి, 30 వేల నగదు అపహరణ.

సత్తుపల్లి అక్టోబర్8 ప్రజా జ్యోతి. : పట్టణంలో పట్టపగలే చోరీ జరిగిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు ఎండి గులాం ఫహీముద్దీన్ తెలిపిన వివరాలు ప్రకారం, పట్టణంలోని గాంధీనగర్ రోడ్ నెంబర్ 4లో నివాసం ఉంటున్నాడు. మంగళవారం భార్య, కూతురుతో సహా ఉదయం 09: 30 నిమిషాలకు వ్యక్తిగత పని నిమిత్తం ఖమ్మం వెళ్ళినాడు. తిరిగి సాయంత్రం 6:30 కి ఇంటికి వచ్చి చూడగా తలుపులు బద్దలు కొట్టి,ఇంట్లో చింద్ర వందరంగా సామాను పడి ఉండటాన్ని గమనించాడు. చోరీ జరిగిందని వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో




ఫిర్యాదు చేశాడు. ఈ చోరీలో 40 తులాల బంగారం, 40 తులాల వెండి, 30 వేల నగదు అపహరణకు గురైనట్లు బాధితులు వాపోయాడు. బాధితులు ఫిర్యాదు మేరకు ఏ.సి.పి రఘు, సీఐ కిరణ్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టినారు.

# పాలేరు జలాశయంలో చేప పిల్లలను విడుదల



క్యాంపు కార్యాలయం సిఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.





**పాలేరు అక్టోబర్ 8 ప్రజా జ్యోతి** మత్యకారుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం పాలేరు జలాశయంలో ఉచితంగా అందించే చేప పిల్లలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారుల కుటుంబాలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వరదలకు వలలు ,తెప్పలు కొట్టుకపోయాయని తీవ్రంగా నష్టపోయామని మత్స్యకారులు మంత్రి ముంగిట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వరదల వల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారు నష్టపోయిన మత్స్యకారులకు అండగా నిలుస్తామని అన్నారు. ఇది ఇందిరమ్మ ప్రభుత్వం, పేదల ప్రభుత్వం. ప్రజలు కోరి తెచ్చుకున్న ప్రభుత్వంలో పేదోడి మొఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యం అన్నారు. అలాగే వరదల కారణంగా దెబ్బతిన్న వారికి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

**సిఎంఆర్,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.**

కూసుమంచి మండలం కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ 84 మందికి 26 లక్షల 58 వేల 500 రూపాయల విలువైన చెక్కులు ,కళ్యాణ లక్ష్మి 40 మందికి 40 లక్షల 4వేల 640 రూపాయల చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని నూతన కోకాకోలా కంపెనీ డిస్ట్రిబ్యూషన్ తీసుకున్న భారీ వీరభద్రం షాపుని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి , అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ ,కార్పోరేషన్ చైర్మన్లు మెట్టు సాయి ,మువ్వ విజయబాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు బేబీ స్వర్ణ కుమారి, ఫిషరిష్ ఏడీ శివ ప్రసాద్ , ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## కోకా కోలా డిస్ట్రిబ్యూషన్ షాప్ నీ ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

పాలేరు అక్టోబర్ 8 ప్రజా జ్యోతి : కూసుమంచి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ భారీ వీరభద్రం నూతనంగా ఏర్పాటు చేసిన కోకా కోలా డిస్ట్రిబ్యూషన్ షాప్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. అనంతరం వ్యాపారంలో దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, గ్రామ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

కల్లూరు అక్టోబర్ 08(ప్రజా జ్యోతి): అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీ 39 యుహెచ్ 9514 నెంబర్ గల వ్యాన్ లో 50 క్వింటాల పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా సమాచారం మేరకు చంద్రుపట్ల గ్రామానికి చెందిన పరిగడుపు గోపాలకృష్ణ అనే వ్యాన్ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని విచారించి,జయంతి గ్రామానికి చెందిన కాజా రామారావు, బత్తులపల్లి గ్రామానికి చెందిన జంగా నరసింహారెడ్డి అనే

## చేతికిరానున్న 'తెల్ల బంగారం'

-మొదటిపేజీ తరువాయి

తీవ్రంగా నష్టపోతున్నారు. కాంటా తూకం పేరుతో, తరుగు పేరుతో మోసాలకు పాల్పడుతూ రైతులను నిలువునా ముంచుతున్నారు. ప్రతి ఏడాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2 లక్షల ఎకరాలకు పైగా పత్తి పంటను సాగు చేస్తున్నారు.

ఈ ఏడాది కూడా 2,01,216 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేయగా 16 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. దీంతో ఇప్పటినుంచే దళారులు పత్తిని కొనుగోలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ఏడాది అధిక విస్తీర్ణంలో పత్తి సాగు కావడంతో.. దిగుబడి సైతం అదేస్థాయిలో వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. దసరా తర్వాత కొన్ని ఏరియాల్లో పత్తితీతకు వచ్చే అవకాశాలు ఉన్నందున సీసీఐ ముందుగానే కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకురానున్నది. ఈ నెల చివరికల్లా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మార్కెటింగ్, వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందుకుగాను నిబంధనలను తయారు చేసింది.

**జిల్లాలో నాలుగుచోట్ల కొనుగోళ్లు..**

పత్తిపంటను అమ్ముకునేందుకు రైతన్నలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో నాలుగు సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే జిన్నింగ్ మిల్లుల వద్ద సంబంధిత యంత్రాంగాన్ని సిద్ధం చేశారు. జిల్లాలోని మంజిత్ కాటన్ మిల్లు సుజాతనగర్, శ్రీలక్ష్మి కాటన్ మిల్లు కారేపల్లి, శ్రీరామ కాటన్ మిల్లు అశ్వాపురం, అనుశ్రీ ఇండస్ట్రీస్ లక్ష్మీపురం ఏరియాల్లో కొనుగోలు చేయనున్నారు. దళారుల భారిన పడకుండా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. పంటల వద్దనే తేమ శాతం తెలిపే యంత్రాలను అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన పత్తి కూపన్లు కూడా ఇస్తున్నారు. పత్తి క్వింటాకు రూ.7,521గా మద్దతు ధరను ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.

**ఆన్‌లైన్‌లో రైతుల పేర్లు నమోదు**

పత్తి పంటను విక్రయించే రైతుల పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ప్రతి రైతు ఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతా నెంబర్‌తోపాటు వేలిముద్రలను ప్రామాణికంగా తీసుకుంటారు. దీనివల్ల ఎవరి పంటను వారే విక్రయాలు చేసుకునే అవకాశం ఉంటుంది. ఇందుకోసం మార్కెటింగ్ శాఖ నిబంధనలను ఖరారు చేసింది. విక్రయించిన పత్తి సొమ్ములు ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి.

**దసరా తర్వాతే కొనుగోళ్లు..**

జిల్లాలో ఈ ఏడాది పత్తి పంటను కొంచెం ఎక్కువగా సాగు చేశారు. సీసీఐ నాలుగు చోట్ల కేంద్రాలను అందుబాటులో ఉంచింది. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు. ఆధార్ నెంబర్‌ను ఎన్‌రోల్ చేసుకొని విక్రయాలు చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. రూ.7,521గా ప్రభుత్వం గిట్టుబాటు ధరను ప్రకటించింది. బ్యాంకు ఖాతాను ఆధార్ నెంబర్‌తో లింక్ చేసుకోవాలి. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాం. సీసీఐ కేంద్రాల్లోనే పత్తి విక్రయాలు చేసుకోవాలి.

## కుల వృత్తులను ప్రోత్సహిస్తాం

-మొదటిపేజీ తరువాయి

కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అధ్యక్షతన పాలేరు రిజర్వాయర్‌లో మంగళవారం జరిగిన చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జలాశయంలో చేపపిల్లలను వదిలిన అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ఇటీవలి వరదలకు తెప్పలు, వలలు నష్టపోయిన మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రకృతి విపత్తుల నిధులు ఎలా కేటాయించాలనే విషయంపై మత్స్యశాఖ కమిషనర్‌తో చర్చించి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పాలేరులో ప్రస్తుతం 7 లక్షల చేప పిల్లలు వదులుతున్నామని, ఇంకా కావాలని అడుతున్నందున మిగిలిన వాటిని కూడా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఆయా సమస్యలను పలువురు మత్స్యకారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. పాలేరు మత్స్య సంపదకు పూర్వ వైభవం తెస్తామని అన్నారు. మత్స్యశాఖ చైర్మన్ సాయికుమార్ మాట్లాడుతూ అవకాశం ఉన్న ప్రతిచోటా చేపల పెంపకానికి చర్యలు చేపడతామని అన్నారు. ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, అడ్‌హక్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, పాలేరు మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు ఇస్లావత్ ఉపేందర్, జిల్లా అధికారి శివప్రసాద్ తదితరులు ప్రసంగించారు. కాగా, ఎనిమిదేళ్లుగా ఎన్నికలు జరగని పాలేరు మత్స్యకారుల సంఘానికి ఇప్పుడైనా ఎన్నికలు జరపాలని కోరుతూ మత్స్యకారులు మంత్రికి వినతిపత్రం అందించారు. దళారులను రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే, మత్స్యకారుల్లోని వర్గపోరు సభలో కనిపించింది.

# ఇంటింటికి సురక్షిత నీటిని అందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీ నగర్ లోని నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ప్రతి రోజు జరుగుతున్న నీటి సరఫరా, మంచినీటి పరీక్షల నిర్వహణ మరియు నీటి శుద్ధి ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు సురక్షిత, శుభ్రమైన నీటిని అందించేందుకు ఈ కేంద్రం నుండి ప్రతి రోజు 30 ఎం.ఎల్.డి నీటిని గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి భూపాలపల్లి మండలాల్లో 196 ఆవాసాలకు శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గొల్ల బుద్దారం మంచినీటి శుద్ధి కేంద్రం నుండి ప్రతి రోజు 9.ఎం.ఎల్.డి నీటిని మల్హర్, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ఆవాసాలు కలిపి మొత్తం 15 ఆవాసాలకు, అలాగే కోనంపేట నీటి శుద్ధి కేంద్రం నుండి మల్హర్, భూపాలపల్లి మండలాల్లోని 23 ఆవాసాలకు సురక్షిత శుద్ధి చేసిన మంచినీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు.

ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించడం ప్రధాన బాధ్యతని, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రిజర్వాయర్ల నుండి తీసుకున్న నీటిని నీటి శుద్ధి కేంద్రాల్లో శుభ్రపరచి, అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సరఫరా వస్తే ట్యాంకర్లు ద్వారా మంచినీటి సరఫరా చేయాలని అన్నారు. సెంట్రల్ లాబ్ ఏర్పాటు ద్వారా జిల్లా పరిధిలోని అన్ని నీటి శుద్ధి కేంద్రాల పరీక్షలు నిర్వహణకు సెంట్రల్ లాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. ప్రతి రోజు క్రమం తప్పక మంచినీటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షలు నిర్వహణ వివరాలు రిజిస్టర్లలో నమోదులు పరిశీలించారు. ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్ శాఖల ద్వారా చేపడుతున్న రహదారుల నిర్మాణాల్లో మంచి నీటి పైపు లైన్లు దెబ్బతింటున్నాయని ఆయా శాఖల అధికారులు రహదారుల నిర్మాణం చేపట్టు సమాచారాన్ని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులకు ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులు రహదారుల నిర్మాణాల ప్రతిపాదనలు రూపకల్పనలో మిషన్ బగీరథ వ్యయాన్ని చేర్చాలని సూచించారు. మంచినీటి సరఫరాకు అవసర మయ్యే నిధులు కొరకు ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి వివిధ అంశాలను పర్యవేక్షించి, సమర్థవంతమైన నిర్వహణ అలాగే నీటి నాణ్యతకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి వాటి ఆచరణీయతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ మాణిక్యాలరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నళిని, డిఈ సంధ్యారాణి, ఏ ఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో రూ. 1 కోటి పలుకుతున్న కిలో డ్రగ్..

**హైదరాబాద్ :** తెలంగాణలో బహిరంగ మార్కెట్లో ఎంఫిట మైన్ ముడి ధరలు కిలో రూ. 1 కోట్ల నుంచి రూ. 2 కోట్ల వరకూ పలుకుతున్నట్లు పోలీసులు సోమవారం తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం. డిమాండ్ ను బట్టి దళారులు ఈ ధరలను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ముడి సరుకును ల్యాబ్ కు తరలించి ఎండీఎం తయారీకి ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. కూకట్పల్లి లో ఎంఫిటమైన్ తయారీ చేస్తున్న వారిని అరెస్టు చేయడంతో వివరాలు వెలుగులోకి వచ్చాయి.

## పోలీసుల ఆధ్వర్యంలో జాబ్ మేళ

**మహబూబాబాద్ :** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్ జిల్లాలోని ఎ బి పంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ తెలిపారు. గూడూరు సిఐ బాబూరావు గూడూరు కొత్తగూడ గంగారాం మండలాలకు చెందిన నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళా నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ థర్డ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 50 కంపెనీలకు పైగా పాల్గొంటాయని, కనీస వేతనం రూ.12 వేల నుంచి ఉంటుందన్నారు. పదో తరగతి, ఇంటర్, డిప్లమా, ఐటీఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, ఫార్మసీ విద్యార్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్ మేళా కు వచ్చే యువకులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయటం జరిగిందని సిఐ బాబూరావు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నల్గొండ :** నల్లగొండ జిల్లా పరిధిలోని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నాగార్జునసాగర్ లోని తన నివాసంలో.. కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమా నుల మధ్య కేక్ కట్ చేసి.. అందరికీ ధన్యవాదములు తెలిపారు. తన జన్మదినం సందర్భంగా.. శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ జైవీర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజలు బీఆర్ఎస్‌కి సీఆర్ఎస్ ఇచ్చారు

**సిద్దిపేట :** గజ్వేల్ నియోజకవర్గంలో మెదక్ ఎంపి రఘునందన్ రావు సమక్షంలో ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరికలు జరిగాయి. రఘునందన్ రావు మాట్లాడుతూ గజ్వేల్ లో మాజీ సీఎం కేసీఆర్ కనిపించడం లేదంటూ లొల్లి మొదలయ్యింది. ప్రతిపక్ష నాయ కుడిగా కేసీఆర్ కి 38 మందిని గెలిపిస్తే ఒకరోజు ఆయన జనాల కోసం